అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 25 జనవరి 2025 పేజీలు : 04

# 'చౌక' చక్కెరకు అర లక్ష అదనం..!



చౌకదుకాణంలో పంపిణీ చేస్తున్న చక్కెర

**యాడికి(తాడిపత్రి), జనవరి 24, ప్రభాతవార్త:**
నిరుపేదలకు చౌకదుకాణాల్లో పంపిణీ చేసే చక్కెర మాటున అక్షరాలా అరలక్ష అదనంగా మింగేస్తున్నారని చాలా మంది చౌకదుకాణాదారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం అరకిలో చక్కెర ప్యాకెట్ ధరను రూ. 17 లకే నిర్ణయించింది. కానీ చిల్లర పేరుతో కొందరు, రూ. 20 లు ఇవ్వాల్సిందేనంటూ మరికొందరు కార్డుదారులతో ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 35 చౌకదుకాణాల పరిధిలో 16,676 దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలు ఉన్నాయి. ఒక్కో కార్డుకు అరకిలో చొప్పున చక్కెర పంపిణీ చేస్తుండగా వేళ్లమీద లెక్కపెట్టేంత మంది మినహా మెజారిటీ డీలర్లు రూ. 3 లు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్కడ రూ. 3 లే కదా అనుకుంటే మొత్తం మీద దాదాపు 16,676 పైగా కార్డుదారుల నుంచి మండల వ్యాప్తంగా రూ. 50,028 లు, ఒకరిద్దరు డీలర్లను మినహాయిస్తే పేదల నుంచి అదనంగా అరలక్ష ఆరగించేస్తున్నారు. కొన్ని చోట్ల మరికొందరు ఘనులు కంది పప్పు రూ. 67 లు అయితే రూ. 70 లు కూడా తీసుకుంటూ వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ ప్యాకెట్లపై ప్రభుత్వం ధరను ముద్రించకపోవడంతో ప్రశ్నించే అవకాశం లేకుండా పోతోందని కార్డుదారులు గగ్గోలు పెడుతు న్నారు. ఈ విషయంపై పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ మారుతి ప్రసాద్‌రెడ్డి స్పందిస్తూ ఈ విషయం మా దృష్టికి కూడా వచ్చిందని, కార్డుదారులెవరూ ఏ డీలర్‌కు అదనంగా ఇవ్వాల్సిన అవసరం లేదని, అలా ఎవరైనా ఒత్తిడి చేస్తే తన 9063637887 నంబరు చరవాణికి సమాచారం ఇవ్వాలని, తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు, రవాణా చేస్తే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 24 ప్రభాతవార్త**
నిత్యావసర వస్తువులు అక్రమ నిల్వలు, రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి సివిల్ సప్లై జాయింట్ కమిటీ మీటింగ్‌ను జాయింట్ కలెక్టర్, డిఎస్ఒ, ఆర్డీఒలు, డిఎంసిఎస్, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశ్యంతో నిత్యావసర వస్తువులు సరుకులను సరఫరా చేస్తోందని వాటిని లబ్దిదారులకు మాత్రమే చెందే విధంగా చూడాలని అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా సివిల్‌సప్లై, పోలీసు, విజిలెన్స్, కమర్షియల్ టాక్స్, తహశీల్దార్ల ఆధ్వర్యంలో ఒక టీం ఏర్పాటు చేసి నిత్యావసరవస్తువులు ఎలాంటి పరిస్థితుల్లో అక్రమ నిల్వలు, అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని గోడౌన్లు, ఎల్‌పిజి, సిఎన్‌జి, పెట్రోల్‌బంకులు, తదితర నిత్యావసరసరుకులు నిల్వ చేసిన ప్రదేశాల్లో తరుచుగా తనిఖీలు నిర్వహిస్తుండాలని ఏదైనా తేడా జరిగితే నిత్యావసరాల చట్టం కింద వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలా ఈ కమిటీలోని వారు తనిఖీలు నిర్వహించిన నివేదికలు ప్రతి నెలా నాల్గవ శుక్రవారం దీనిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్డీఒలు, తహశీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు లక్ష్యాల మేరకు చౌక ధరల దుకాణాలు, మండల స్టాక్ పాయింట్లను తనిఖీలు చేసి వాటి నివేదికలను కూడా తదుపరి నిర్వహించే సమీక్షా సమావేశంలో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, ఆర్డీఒలు కేశవనాయుడు, వసంతబాబు, ఏబివి ఎస్‌పి శ్రీనివాస్, రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రసాద్, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్ శేషాద్రి, డిఎస్ఒ రమేష్‌రెడ్డి, ఏఎస్ఒ జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జన సంద్రంగా మారిన వెంకటాపురం

### - పరిటాల ఘాట్ వద్ద కుటుంబ సభ్యుల ఘన నివాళులు - భర్తను తలచుకుని కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత
### - వెంకటాపురం వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపి, ఇతర ముఖ్య నాయకులు


సభలో మాట్లాడుతున్న పరిటాల సునీత, చిత్రంలో మంత్రి సబిత, ఇతర టిడిపి నేతలు


పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తదితరులు


పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ తదితరులు

**రామగిరి, జనవరి 24 ప్రభాతవార్త**
మాజీ మంత్రి, టిడిపి నాయకుడు పరిటాల రవి 20వ వర్ధంతి వేలాది మంది అభిమానుల మధ్య శుక్రవారం జరిగింది. రవి స్వగ్రామం వెంకటాపురం జనసంద్రంగా మారింది. వివిధ జిల్లాలతోపాటు పక్కనున్న కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున అభిమానులు తరలి ర ఆవడంతో ముందుగా వెంకటాపురం ప్రాంతం వేలాది మంది జనంతో కిటకిటలాడింది. మొదట పరిటాల కుటుంబ సభ్యులు ఘాట్ వద్దకు వచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రవి కుమారుడు పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద పూజలు చేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారికోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రవిని కీర్తిస్తూ జానపద సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించారు. రవి వర్ధంతి సందర్భంగా మంత్రి సవిత, ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్.రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హనుమంతరాయ చౌదరి, ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు, సీపిఐ నాయకులు, కర్ణాటక ప్రాంతం నుంచి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రాంతం నుంచి అభిమానులు, అధికారులు, అనధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భారీ స్థాయిలో వచ్చిన అభిమానులతో వెంకటాపురం జనసంద్రంగా మారింది. వాహనాలు పెద్ద ఎత్తున తరలిరావడం, మంత్రులు, ఎమ్మెల్యేల రాక నేపథ్యంలో పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**కన్నీరు పెట్టుకున్న పరిటాల సునీత :**
రవిఘాట్ వద్ద నివాళులు అర్పించిన సమయంలో ఆయన సతీమణి, ఎమ్మెల్యే ప రిటాల సునీత ఉద్వేగానికి గురయ్యారు. అక్కడే కాసేపు కూర్చుని కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనవరి మాసం వచ్చిందంటే మా గుండెల్లో ఏదో తెలియని వెలితి కనిపిస్తుందన్నారు. వేలాది మంది తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తుంటే, ప్రజల గుండెల్లో ఎంత బలం ఉన్నారో మాకు అర్థం అవుతోందన్నారు. ఈ నేల ఉన్నంత వరకు పరిటాల రవిని ఎవరు మరువరన్నారు. పరిటాల రవి మరణించి 20 ఏళ్లైనా ఇప్పటి వరకు ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆయన భార్యగా ఉండటం నాకు దక్కిన ఒక గొప్పవరం అన్నారు. ఆయన మరణం తర్వాత నేను ఎదుర్కొన్న కష్టాలు, పగవాడికి కూడా రాకూడదన్నారు. ఆయనకు ఒక ఫ్యాక్షనిస్టుగా ముద్రవేసే ప్రయత్నం చేశారని, కానీ ఆయన ఫ్యాన్ నుంచి ఎన్నో గ్రామాలకు విముక్తి కలిగించి, ఆ ప్రాంతాలను అభివృద్ధి చేసిన వ్యక్తి అన్నారు. రవి 20వ వర్ధంతి సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. త్వరలో ఉచిత వివాహాలు, మెగా రక్తదాన శిభిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

**వందేళ్ల తర్వాత రవి పేరు చెప్పుకునేలా చేస్తాం.. పరిటాల శ్రీరామ్**
తన తండ్రికి నివాళులు అర్పించిన తర్వాత పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. పరిటాల రవి తొలి వర్ధంతి నుంచి 20వ వర్ధంతి వరకు ఆయనపై ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. ఆయన మొదటి వర్ధంతి రోజు ఏ స్థాయిలో జనం వచ్చారో ఈ రోజు కూడా అదే స్థాయిలో జనం కనిపిస్తున్నారన్నారు. రాజకీయంగా ప్రజా ఉద్యమాలలో ఆయన చేసిన పోరాటాలు, ఎప్పటికీ మరువలేవన్నారు. పరిటాల రవి కలలు కన్న విధంగా, ఆయన ఆశయాల కోసం పని చేస్తామన్నారు. మా అవసరం ఎక్కడ ఉన్నా అక్కడికి వెళ్లి పని చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఆ రోజు మా కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలంతా అండగా నిలిచి ధైర్యంగా నింపారన్నారు. ఆ ధైర్యంతో 20 ఏళ్లపాటు కొనసాగాలన్నారు. ఇక నుంచి రవిపేరును వందేళ్లపాటు చెప్పుకునే విధంగా ముందుకెళ్తామన్నారు. నాకు తండ్రి లని లోటును తీర్చిన ఈ ప్రాంత ప్రజల కోసం చివరి వరకు పని చేస్తానన్నారు.





## వంద వర్ధంతులైనా.. పరిటాల రవిని జనం మర్చిపోరు

### - పరిటాల రవి ఒక వ్యక్తికాదు.. ఆయన ఒక శక్తి
### - పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
### - పరిటాల ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి


పరిటాల ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తదితరులు

**అనంతపురం అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త**
ఒకప్పుడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలంటేనే భయపడేవారని, అలాంటి సమయంలో పరిటాల రవి అందరిలో ధైర్యాన్ని నింపి పార్టీని ముందుకు నడిపించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో జరిగిన పరిటాల రవి 20వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, హిందూపురం ఎంపి బికె.పార్థసారధి, అనంతపురం నియోజకవర్గ నాయకులతో కలసి పరిటాల రవి ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. పార్టీ కష్ట సమయంలో రవి ఎదురొడ్డి పోరాడిన తీరును ఎవరూ మర్చిపోలేరన్నారు. ఆ రోజు జిల్లాలో పార్టీ నిలబడిందంటే పరిటాల రవి వల్లనేనన్నారు. అసలు పరిటాల రవి ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక శక్తి అన్నారు. 20వ వర్ధంతి కాదు, 100 వర్ధంతులైనా ఈ జనాభిమానం తగ్గదన్నారు. తనకు ఎంపిపిగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించింది. పరిటాల సునీత అని, ఆ సహకారం తనను ఎమ్మెల్యే స్థాయి వరకు తీసుకెళ్లిందని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర ఇశ డాక్టర్ పి.ఎం.లక్ష్మిప్రసాద్, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బుక్కరాయసముద్రం మాజీ జడ్పిటిసి రామలింగ రెడ్డి, టిడిపిరాష్ట్ర నాయకుడు గంగారామ్, మాజీ గ్రంథాలయ చౌర్మన్ గౌస్‌మొహిద్దీన్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, తెలుగు మహిళ నాయకురాలు చరిత, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, టిడిపి నాయకులు గోపాల్‌గౌడ్, తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపన..పరిష్కారం ఓ 'కల్పన'..!

### - నాన్చుడు ధోరణితో పెరుగుతున్న వివాదాలు
### - విమర్శలకు దారితీస్తున్న అధికారుల ధోరణి


బుడగ జంగాల వారి గురించి తహసీల్దార్‌తో చర్చిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**యాడికి(తాడిపత్రి), జనవరి 24, ప్రభాతవార్త:**
తమ పరిధిలో తలెత్తే సమస్యలను లౌక్యంతో పరిష్కరించే అధికారులు కొందరైతే, చట్టాన్ని అనుసరించి పరిష్కారం చూపిన తర్వాత ఉన్నతాధికారుల నిర్ణయానికి వదిలేసే అధికారులు మరికొందరు, రాజకీయం జోక్యంపెరిగేలా కాలయాపన చేసి పరిష్కారాన్ని ఓ కల్పనలా మార్చే అధికారులు ఇంకొందరు. ఈ మూడో కోవకు చెందిన అధికారులుగాయాడికి మండల అధికారులు పలువురి విమర్శలు ఎదుర్కొంటున్నారు. సున్నితమైన సమస్యలను జఠిలం చేసి ఇరు వర్గాల మధ్యమరింత అగ్గిని రాజేలా వ్యవహరిస్తున్నారని ఇక్కడి అధికారులు ఆరోపణలు మూటగట్టుకుంటున్నారు. ఇటీవల ప్రధానంగా కొన్నిసమస్యలు అటు గ్రామస్థులను, అటు కొన్ని వర్గాలను వేదిస్తుండటం విశేషం. నెలల తరబడి ఈ సమస్యల పరిష్కారం పట్లనిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండటం అధికారుల చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పవచ్చు.

- యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో తలెత్తిన స్థల వివాదం చిలికి చిలికి గాలివానగా మారుతోంది. రెండు వర్గాలుఒక వైపు, మరో వర్గం మరోవైపు సదరు స్థలం తమదంటే తమదని అగ్గిరాజేసుకునేలా అధికారుల తీరు తయారైంది. సర్వే నం.449 లో తమకు 1.14 ఎకరాలు కొనుగోలు చేసి రిజిష్టరు చేయించుకున్నామని, దీన్ని కొందరు 2022లో ఆక్రమించుకుంటేరెవెన్యూ, పోలీసుల సహకారంతో ఆ ఆక్రమణలను తొలగించుకున్నామని, ప్రస్తుతం మరలా షణ్ముగరెడ్డి అనే వ్యక్తి సదరు భూమికిఅడ్డంగా నిర్మాణాలు చేపడుతున్నాడని బిక్షాటనపై ఆధారపడిన బాధితురాలు లక్ష్మిదేవి వాపోతోంది. కమలపాడు రోడ్డుకు, తమ భూమికిమధ్యన 10 అడుగుల వెడల్పు మేర మాత్రమే స్థలముందని, సదరు స్థలాన్ని ఎవరికీ కేటాయించలేదని అప్పటికే చేపట్టిన నిర్మాణాలనుఅధికారులు తొలగించారని బాధితురాలు అధికారులకు మొరపెట్టుకుంటోంది. ఈమె కుటుంబానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతుగానిలుస్తుండటం విశేషం. తమకి అడ్డంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని నిలిపివేయడంలో సహకరించాలంటూ సీఐ నుంచి ఏఎస్పీ, వరకు, వీఆర్వో నుంచి తహసీల్దార్, ఆర్డీవోల వరకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని ఆమె కన్నీరు మున్నీరవుతోంది. సదరు నిర్మాణం అక్రమమా, సక్రమమా తేల్చడంలో అధికారుల జాప్యం ఘర్షణ వాతావరణానికి దారితీస్తుండటం గమనార్హం.


కమలపాడు రోడ్డులో వివాదాస్పదంగా మారిన నిర్మాణం


తూట్రాళ్లపల్లిలో సమస్యాత్మక స్థలాన్ని సందర్శించిన ఎంపీడీవో, ఈఓఆర్డీలు

- యాడికి మండలం తూట్రాళ్లపల్లిలో ఇద్దరి మధ్య తలెత్తిర రస్తా వివాదం గ్రామానికంతటికీ చుట్టుకుంటోంది. దారికి ఇరువైపులా ఒకరురాళ్లు తరలించడం, ఆ తర్వాత నిర్మాణం చేపట్టడం జరిగితే..మరొకరు ట్రాక్టరును అడ్డంగా నిలపడంతో గ్రామస్థులు జోక్యం చేసుకోవాల్సివచ్చింది. సమస్య తలెత్తిన ప్రతిసారి పోలీసులకు, అధికారులకు జనం ఫిర్యాదు చేయడం, వారు వచ్చి పరిశీలించడం, తాత్కాలిక ఉపశమనం చూపి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. ఈ సమస్య చిలికి చిలికి గాలివానగా మారి పోలీసులే జాగరణ చేయాల్సివచ్చింది. తహసీల్దార్, ఎంపీడీవో, ఈఓఆర్డీలతో పాటు ఎస్సై, సీఐలు ప్రత్యక్షంగానూ, డీఎస్పీ పరోక్షంగా సమస్యను పరిశీలించారే తప్ప పరిష్కారంచూపలేకపోతున్నారు. లోకాయుక్త ఆదేశాలు,సర్వే నివేదికలు ఏమి తేల్చాయో దాన్ని అమలు చేయడంలో కూడా అధికారులు మీనమేషాలులెక్కేస్తున్నారంటే వారి చిత్తశుద్ధిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అధికారుల ఆదేశాలను ధిక్కరించినవారిపై కేసులు నమోదు చేయాలని జిల్లాపంచాయతీ అధికారులు సూచించినా మండలస్థాయి పంచాయతీ రాజ్ అధికారులు కాలయాపన చేస్తుండటం విమర్శలకు దారితీస్తోంది.

- అలాగే మండల పరిధిలోని కోర్టు వివాదాస్పద సాగుభూమిలోని పంటను ధ్వంసం చేసిన రోజు మధ్యాహ్నం నిందితులతో కలసి ఇద్దరుమండల స్థాయి అధికారులు ఓ కార్యాలయంలో సుదీర్ఘ చర్చలు జరపడం, ఆ రోజు రాత్రికే విధ్వంసం చోటు చేసుకోవడం పట్ల కూడా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. భూ వివాదాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాల్సింది పోయి తీవ్ర జాప్యం చేస్తూ వివాదాలకుమరింత ఆజ్యం పోస్తున్న అధికారుల తీరు మరిన్ని విమర్శలను మూటగట్టుకుంటోంది. గతంలో రెండు పర్యాయాలు ఈ మండలంలోవిధులు నిర్వహించి ఒక సామాజిక వర్గానికే కొమ్ముకాస్తాడని పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కొని ఇటీవల బదిలీపై వెళ్లిన వీఆర్వోను మళ్లీఇక్కడికే డిప్యుటేషన్‌పై తెచ్చి ప్రజలపై రుద్దాలని కొందరు రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.ఆయా శాఖల ఉన్నతాధికారులుజోక్యం చేసుకొని కాలయాపన జరుగుతున్న సమస్యలపై దృష్టి సారించాలని పల్లెల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలని మండల వ్యాప్త ప్రజలు కోరుతున్నారు.


తూట్రాళ్లపల్లిలో సమస్యాత్మకంగా మారిన దారి

02ATP27_02ATP27.qxd 24-01-2025 PM 10:45 Page 1



## సచివాలయ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమ రూపంలో గర్జిస్తాం ఖబర్దార్

### బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందునూరు నాగరాజు

రాయదుర్గం టౌన్ జనవరి 24 ప్రభాతవార్త



బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం ఉద్యోగ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లిన బహుజన సమాజ్ పార్టీ పెద్దలు రాష్ట్ర కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు ఐపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థలో రేషనలైజేషన్ సచివాలయ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల గురించి ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందుబాటులో తేవడానికి గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పరిచిందని ఆయన తెలిపారు. సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులైనా ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న హక్కులు, అవకాశాలు, ప్రయోజనాలు అందుబాటులో లేకుండా పోయాయని ఇది సహజ న్యాయ సూత్రాలను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఈ విషయాలను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వమైన వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 1,27,000 మంది సచివాలయ ఉద్యోగులున్నారని వీరంతా ఉన్నత విద్యావంతులుగా ఉండటమే కాకుండా ప్రత్యేక ఎంపిక విధానంతో ఉద్యోగాల్లో తీసుకోబడ్డారని వీరి సేవలు ఎంత ప్రాధాన్యత కలిగినవో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి కొంత సర్వీస్ గడిచిన తర్వాత ప్రమోషన్ అవకాశం ఉంటుందని ఈ అవకాశం సచివాలయ ఉద్యోగులకు లేకపోవడం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమన్నారు. ఇప్పటికే పెరిగిన పని భారంతో సతమతమవుతున్న సచివాలయ ఉద్యోగులు రేషనలైజేషన్ విధానంతో ఇంకా పని పెంచడం చట్ట విరుద్ధమని ఈ విషయాలన్నింటినీ పరిశీలించి రేషనలైజేషన్ విధానాన్ని పునః పరిశీలించవలసినదిగా కోరుతున్నామన్నారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగుల యెడల వివక్షకు అవకాశం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని ప్రయోజనాలు అందేటట్లుగా వేతన సవరణ, కేడర్ ఫిక్సేషన్, ప్రమోషన్ చానల్ ను, జాబ్ చార్టును ఏర్పరిచి అమలు చేయవలసినదిగా కోరుతున్నామన్నారు పై పేర్కొన్న సచివాలయం ఉద్యోగ సమస్యలను పరిష్కరించలేని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికాబద్దంగా ,వాళ్ళ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమ రూపంలో సమాధానం చెబుతామన్నారు. త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పత్రికా ముఖంగా తెలియజేశారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి పడి వివాహితమృతి

బ్రహ్మసముద్రం జనవరి 24 ప్రభాతవార్త



మృతి చెందిన తిప్పక్క దృశ్యం

మండలంలోని పిల్లల పల్లి గ్రామానికి చెందిన కురుబ తిప్పక్క,వయస్సు (54) గురువారం సాయంత్రం 6.00గంటల సమయం లో తన కుమారుడు హనుమంతరాయుడు తో పాటు మోటార్ సైకిల్ పై గుమ్మగట్ట గ్రామం నుండి తన గ్రామం పిల్లలపల్లికి గ్రామంకి వస్తువుండగా కురుబ తిప్పమ్మ కళ్ళు తిరిగి క్రిందకు పడిపోగ తలకు వెనుక భాగమున రక్త గాయము అయ్యి అక్కడికక్కడే చనిపోయిందని రాబడిన పిర్యాదు మేరకు ఎస్సై నరేంద్ర కుమార్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుండిగానిపల్లి గ్రామంలో రీసర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

బ్రహ్మసముద్రం.జనవరి.24. ప్రభాతవార్త



రీసర్వేను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని గుండిగాని పల్లి గ్రామము నందు రెవిన్యూ అధికారులు చేపట్టిన భూముల రీ సర్వేను బ్రహ్మ సముద్రము తహ సీల్దార్ అర్ సుమతి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి రెవిన్యూ సిబ్బంది కి ఆదేశిస్తూ సక్రమం సర్వే నిర్వహించాలని. అదేవిధంగా రైతులు సైతంతమ పో లాలు సర్వే చేస్తున్న సమయం నందు అధికారులకు సహకరించి తమపొలాల హద్దులు చూయించుకో వాలని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి అర్ ఐ నాగిరెడ్డి వీఆర్ఓలు సర్వేయర్లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సామాజిక తనిఖీలు

కంబదూరు, జనవరి 24, ప్రభాతవార్త



భోజన శాలను పరిశీలిస్తున్న సామాజిక తనిఖీ బృందం

కంబదూరు మండలం తిమ్మమ్మపురలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఏపీ సాట్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సమగ్ర శిక్ష, డొక్క సీతమ్మ మధ్యహ్నన భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులలో కలసి గ్రామ సభ ఏర్పాటు చేసిపాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత ప్రమాణాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సామాజిక తనిఖీ బృందం అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పాఠశాల కమిటీ ఛైర్మెన్ రాము, సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ లక్ష్మీనారాయణ, సిబ్బంది అనిల్, రాజు నాయక్, కమిటీ మెంబర్లు, ఉపాధ్యయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గం బూత్ వింగ్ అధ్యక్షుడిగా డి తిప్పేస్వామి

శెట్టూరు. జనవరి. (23). ప్రభాతవార్త



డి తిప్పేస్వామి

కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో శెట్టూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా, ఎంతో క్రమశిక్షణతో ,పార్టీ బలోపేతం కోసం, నిరంతరం శ్రమిస్తూ, ముందుకు పయనిస్తున్న కార్యకర్తను పార్టీ కోసం పనిచేసిన తీరును గుర్తించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించారు ఈ సందర్భంగా డి.తిప్పేస్వామి. ప్రభాతవార్త తో. మాట్లాడుతూ , నాపై ఎంతో నమ్మకం ఉంచి, కళ్యాణదుర్గం నియోజకవర్గ బూత్ వింగ్ అధ్యక్షుడిగా నియమించినందుకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీముఖ్యమంత్రివర్యులు, జగన్మోహన్ రెడ్డి మరియు ప్రత్యేకంగా ,కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త ,గౌరవనీయులు డాక్టర్ తలారి రంగయ్య అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి వైస్సార్సీపీ రాష్ట్రా కార్యదర్శిబోయ తిప్పేస్వామి తాలూకా నాయకులు మండల నాయకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

## మౌలిక సదుపాయాలే లక్ష్యంగా పనిచేయండి

### ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర

హిందూపురం జనవరి 24 ప్రభాతవార్త

పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వార్డుల వారీగా విస్తృతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఎమ్మెల్యే పిఎ బాలాజీ పాల్గొన్నారు. డాక్టర్ సురేంద్ర మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధం మెరుగుపరిచేందుకు రెగ్యులర్ గా డ్రైనేజీల శుభ్రం చేయడం, చెత్తను తొలగించడం చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అవసరమైన కాలనీల్లో, శివారు ప్రాంతాల్లో వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎక్కడ చూసినా కుక్కలు స్వైరవిహారంచేస్తూ ప్రజలు తీరాఇబ్బందుల్లో పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రధాన రహదారుల్లో ఆవులు, దూడలు అడ్డుగా రావడంతో ట్రాఫిక్ అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడం జరుగుతుందన్నారు. పట్టణంలో కొత్తగా రోడ్లు, డ్రైన్లు నిర్మాణం, నీటి సరఫరా మరింత మెరుగుపరిచేందుకు కావలసిన నిధుల కోసం ఇప్పటికే ప్రతిపాదనలు తయారుచేసి పంపడం జరిగిందని త్వరలోనే విడుదల కానున్న అన్నారు. అధికారులు మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పరిశుద్ధ సిబ్బంది కొరత ఉందని, అదేవిధంగా అవసరమైన యంత్రాలు, పనిముట్లు తక్కువగా ఉన్నాయని వివరించారు. అందుబాటులో ఉన్న నిధులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని సురేంద్ర స్పష్టం చేశారు. కుక్కలు, ఆవులు తరలించేందుకు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా వార్డుల్లో ప్రజల నుంచి, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వివిధ విభాగాలకు చెందిన అధికారులు, తెలుగుదేశం పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, ఆ పార్టీ వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

## కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె.వి చలపతి

హిందూపురం టౌన్ జనవరి 24 ప్రభాతవార్త

కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీనియర్ నాయకులు కె.వి చలపతి ఎన్నికైన సందర్భంగా స్థానిక ఆయన కార్యాలయంలో శుక్రవారం పలువురు ఘనంగా సన్మానించారు. ముదిరెడ్డిపల్లి కురుబ సంఘం కమిటీ సభ్యులు, పరిగి మండల విట్టపల్లి కురుబ సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన సదస్సు

రాయదుర్గం టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)



పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పట్టణంలోని పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం జబ్బు వచ్చిన వెంటనే సరియైన సమయంలో సరైనా వైద్యులచే చికిత్స తీసుకోవడము ప్రతి వ్యక్తి పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలని రాయదుర్గం అర్బన్ వైద్యాధికారి డా.యశ్వంత్ ఆరోగ్య విద్యా బోధకులు వైద్య విద్యా అధికారి లక్ష్మీ నారాయణ మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. స్వచ్ఛ రాయదుర్గం, స్వస్థ రాయదుర్గం లో భాగంగా అర్బన్ పరిధిలోని 9 వ సచివాలయం ,డ్రైవర్లు కాలనీ లో ఆరోగ్య అవగాహన సదస్సు , బాలికా సంరక్షణ మరియు ఫ్రైడే డ్రైడే ఆవశ్యకత తెలియజేశారు. ఇందులో భాగంగా డా యశ్వంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అప్పుడే దోమ కాటు వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు కాక టైఫాయిడ్, కామెర్లు వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చుని తెలిపారు. ప్రతి జబ్బు ప్రారంభము లో నే జ్వరము తో పాటు కొన్ని లక్షణాలతో మనకు హెచ్చరికను పంపుతుందని వాటిని గుర్తించి ఎటువంటి నిర్లక్ష్యము వహించచకుండ ప్రభుత్వ ఆసుపత్రి లో ఉండే నిష్ణాతులైన వైద్యులచే చికిత్స తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య విద్యా బోధకులు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బాలికల లంటే చిన్న చూపు తగదని , ప్రతి బాలికలకు ఉన్నత విద్యను పొందే హక్కు, జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి చెందే హక్కు ఉంటుందని , ప్రతి వ్యక్తి బాలికల హక్కుల రక్షణలో భాగస్వాములు అవుతూ వారి ఎదుగుదలకు కృషి చేయాలనీ తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దోమల నివారణ ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే పాటించాలని , అప్పుడే దోమ కాటు వల్ల కలిగే జబ్బుల నుండి రక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శాంతకుమారి, శానిటేషన్ సెక్రటరీ నరేష్ ,హెల్త్ సెక్రటరీ లు సరోజ, ఈశ్వరమ్మ, ప్రమీల మరియు ఆశా కార్యకర్తలు సుశీల, అంజినమ్మ, యశోద, జ్యోతి,పద్మ పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి నూతన అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్

శెట్టూరు, జనవరి 23 ప్రభాతవార్త



అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్ దృశ్యం

అనంతపురం జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా కొనకొండ్ల రాజేష్ నియమించబడ్డారు ఈ సందర్భంగా అడ్వకేట్ మోపిడి భీమలింగ మూపిడి భీమశంకర్ మరియు ఇతరులు జిల్లా కేంద్రానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలతో ఘనంగా సన్మానించి పార్టీ అభివృద్ధికి జిల్లా అభివృద్ధికి చొరవ తీసుకోవాలని కోరారు.

## పశువైద్య శాలను తనిఖీ చేసిన ఉరవకొండ డివిజన్ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేషులు

బెలుగుప్ప, జనవరి 24 ప్రభాతవార్త



తనిఖీ నిర్వహిస్తున్న అధికారి

బెలుగుప్ప మండల కేంద్రంలో పశువైద్య శాలను ఆకస్మికంగా ఉరవకొండ డివిజన్ డైరెక్టర్ జి.వెంకటేషులు తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారి మాట్లాడుతూ.. పశువులకు, గొర్రెలకు, మేకలకు వ్యాధి నిరోధక టీకాలు అందజేశారా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. నట్టల నివారణ వ్యాధి నివారణ మందులను ఉచితంగా అందజేశారు. కళ్యాణదుర్గం పశువైద్యాధికారి హరిణి, గర్భ కోశ పరీక్షలను నిర్వహించారు. దుద్దేకుంట గ్రామంలో పశువులను స్రవంతి, రమేష్ పశువులకు, మేకలకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు అందజేసి గొర్రెలకు మందులనుతాపించారు. ఆగ్రామానికిచెందిన టిడిపినేత మాట్లాడుతూ.. పశు సంపద గల రైతులకు టిడిపి ప్రభుత్వం అండగా ఉ ంటుందని చనిపోయిన పశువులకు నష్టపరిహారం చెల్లించడంలోకూడా ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పశువైద్యాధికారి శ్రీనివాసగుప్తా, మారుతి, ఎరిస్వామి, విజయ్కుమార్, చంద్రశేఖర్, అనిల్కుమార్, హరిణి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరిటాల రవీంద్రకు ఘన నివాళి అర్పించిన తెదేపా నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:



పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నందమూరి తారక రామారావు పిలుపుతో తెలుగుదేశం పార్టీలోకి వచ్చి బడుగు, బలహీనుల అభ్యున్నతి కోసం శ్రమించి అసువులు బాసిన మాజీ మంత్రివర్యులు పరిటాల రవీంద్ర వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వద్దకు చేరుకుని ఆయన కార్యాలయ ప్రజావేదిక వద్ద మాజీ మంత్రి పరిటాల రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల రవీంద్ర తన జీవితం మొత్తం పేద ప్రజలకు, జిల్లాలోనే మొట్ట మొదటిగా పేద బడుగు, బలహీన వర్గాలకు ఉచిత వివామాలు జరిపి వారికి అండగా నిలిచి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోయారని టిడిపి నాయకులు గుర్తు చేసుకున్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

డి.హీరేహాళ్, జనవరి 24 ప్రభాతవార్త:



నీలకంటేశ్వరస్వామి దేవస్థానం కూడలిలో మానవహారం చేస్తున్న దృశ్యం

డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో శుక్రవారం రాయదుర్గం సిడిపిఓ ఏ.ఎల్.పద్మావతి అధ్యక్షతన ఘనంగా జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్షత, భ్రుణ హత్యలు, బాల్య వివాహాలు దితర వాటి గురించి వివరించారు. బాల్య వివాహాలం చేసుకోవడం వలన కలిగే నష్టాలు గురించి బాలిక విద్య ఆరోగ్యం,భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. హెల్ప్లైన్ నెంబర్ గురించి, గుడ్ టచ్,బ్యాడ్టచ్ గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.హీరేహాళ్ మండల సూపర్వైజర్ బి.నాగరత్న, రాయదుర్గం సూపర్వైజర్ ఈశ్వరమ్మ, కెజిబివి ప్రిన్సిపల్ శిల్పా, ఎంఎల్హెచ్పి సుకన్య, ఎఎన్ఎం రేఖ, జీఎంఎస్కెఎస్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మలెమ్మ దేవి పూజల్లో వాల్మీకి సంఘం అధ్యక్షుడు

డి.హీరేహాళ్, జనవరి 24 ప్రభాతవార్త:



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండి తదితరులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి గ్రామ దేవత మలెమ్మ పూజల్లో పాల్గొన్నారు. శుక్రవారం రాయదుర్గం మండలంలోని గొల్లపల్లి గ్రామ సమీపంలోని మలెమ్మ దేవికి ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు, మిత్రులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శిరిగేదొడ్డి తిప్పేస్వామి ఆయన మిత్రులు బంగి శంకర్, బిఎస్టి వెంకటేశులు, కృష్ణమూర్తిల ఆహ్వానం మేరకు మలెమ్మ అమ్మవారి పూజల్లో పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్టైలర్ రఘు, లాల్స్వామి, మిత్రులు గాజుల భీమరాజులు తదితరులు ఉన్నారు.

## కంటిచూపుతో పాటు ఆరోగ్యం అత్యంత అవసరం

రాయదుర్గం, జనవరి 24 ప్రభాతవార్త:

కంటి చూపు మరియు దేహదా రుఢ్యము తోపాటు ఆరోగ్యం అత్యంత అవసరమని, సకాలంలో వాహనదారులు కావలసిన పరీక్షలు చేసుకోవడం తప్పనిసరి అని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం వాహన డ్రైవర్లకు సేమ్విజన్ కంటి వైద్యశాల నందు డాక్టర్ మురళి మోహన్ కంటి వైద్య నిపుణుల చే 15మంది వాహన దారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లటం, స్కూలు పిల్లలను ఎక్కువ సంఖ్యలో తీసుకు వెళ్లడం చట్టరిత్యా నేరమన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, ఫిట్నెస్ లేకుండా మరియు మథు పదార్థములు, మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, అటువంటి వారికి జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్లు ధరించాలని, కార్లు మరియు ఇతర వాహన దారులు సీట్ బెల్టు ధరించడం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు.

## నేడు హైవే భూసేకరణకై మండలంలో గ్రామసభలు

గోరంట్ల, జనవరి 24 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న తహశీల్దార్

మండలంలోని నాలుగు రెవెన్యూ పంచాయతీల పరిధిలో భూసేకరణ కోసమై శనివారం నుండి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మారుతిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాలు వెల్లడిస్తూ ఈ నెల 25న శనివారం ఒకే రోజుఆయాప్రాంతాల్లో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని మందలపల్లి, జోకులదిన్నె ఒడ్డు పరిధిలో మందలపల్లి సచివాలయం1లో ఉదయం10.30 గంటలకు 11.36 ఎకరాలకు సంబంధించి అలాగే గోరంట్ల 1లో 12.30 గంటలకు 0.98 సెంట్ల భూమికి సంబంధించి, అలాగే మల్లాపల్లి గ్రామ సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు .0487 సెంట్ల భూమికి సంబంధించి, బూదిలి గ్రామ సచివాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు 11.71 ఎకరాల భూసేకరణ సంబంధించి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే నిర్మాణం కోసం ఈ భూమిని సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామసభల కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, రైతులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ద్విచక్రవాహనం ఢీ కొని బాలునికి తీవ్రగాయాలు

గుత్తి, జనవరి 24 ప్రభాతవార్త



బాలుడు గాయపడిన దృశ్యం

గుత్తిఆర్ఎస్లోని పత్తికొండ రోడ్డులో బైకు ఢీ కొని లోకేష్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుత్తి ఆర్ఎస్కు చెందిన శంకరాచారి, లక్ష్మిరత్నమ్మ దంపతుల కుమారుడు లోకేష్ శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ సంఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అయితే బైకు నిర్వాహకులు బైకు నిలపకుండా పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన బాలున్ని తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కల్లుగీత కార్మికులకు లాటరీ పద్ధతిలో షాపుల కేటాయింపు

పుట్టపర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త



లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్, ఎక్సైజ్ అధికారులు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం లోని వివిధ జిల్లాల్లోని కల్లు గీత కులాల వారికీ 10 శాతం షాపులను రిజర్వు చేస్తూ మొత్తం 335 షాప్ లకు ప్రత్యేకమైన నోటిఫికేషన్ జారీ చేసింది. శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించి గౌడ్, ఈడిగ, గౌడ కల్లు గీత ఉప కులాలను గుర్తించి గౌడ్ లకు ఒకటి, ఈడిగ లకు 7, గౌడలకు ఒకటి చొప్పున మొత్తం 9 షాపులను కేటాయించారు. షెడ్యూల్లో భాగంగా శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ , బీసీ వెల్ఫేర్ అధికారి గంగాద్రి, స్థానిక జిల్లా కల్లు గీత ఉప కులాల బాధ్యులు గంగాధర్ గౌడ్, హరి కృష్ణ గౌడ్, సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరి ప్రక్రియ నిర్వహించారు. ఆయా కులాలకు షాపులను లాటరి ప్రక్రియ ద్వారా కేటాయించారు. ఇందులో కదిరి మున్సిపాలిటీ షాప్ గౌడ్ కులానికి, తాడిమర్రి షాప్ గౌడ కులస్థులకు వచ్చాయి. హిందూపురం మున్సిపాలిటీకి ఒక షాప్, ధర్మవరం మున్సిపాలిటీకి ఒక షాప్, హిందూ పురం రూరల్ కు ఒక షాప్, చిలమత్తూరుకు ఒక షాప్, పుట్టపర్తి రూరల్ కు ఒక షాప్, పెనుగొండ రూరల్ కు ఒక షాప్, ఎన్.పి కుంటకు ఒక షాప్ చొప్పున మొత్తం 7 మద్యం షాపులను ఈడిగ కులానికి కేటాయించారు.

## మారెమ్మ దేవాలయంలో చోరీ

బెలుగుప్ప, జనవరి 24 ప్రభాతవార్త



క్లూజ్ టీంతో ఎంక్వైరీ చేస్తున్న పోలీసులు

బెలుగుప్ప మండల పరిధి లోని ఎలగల వంక గ్రామంలో వెలసిన మారమ్మగుడి వద్ద మారెమ్మ అమ్మవారి నాగబాడి , ముఖ కవచం, రెండు తాళీ బొట్టులు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, ఆ గ్రామ పెద్దలు పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసు సిబ్బంది ఫింగర్ ప్రింట్ అధికారులు తనిఖీ చేశారు. 60వేలు విలువ చేసే నగలను ఎత్తుకెళ్లారని, ఆ గ్రామ పెద్దలు తెలిపారు. ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాలికలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి

రాయదుర్గం రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

సమాజంలో బాలికలు బాగా చదువుకుని అన్ని విధాల అభివృద్ధి చెందాలని సిడిపిఓ పద్మావతి, డాక్టర్ యశ్వంత్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రాధాకృష్ణ మునిసిపల్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు జీవించకు, చదువుకునే హక్కు, ఆరోగ్యంగా ఎదిగే హక్కు, అభివృద్ధి చెందే హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహం వల్ల జరిగే నష్టాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సూపర్వైజర్లున్న ఈశ్వరమ్మ, జ్యోతి లక్ష్మి, అంజినమ్మ, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ టియుఎస్ అధ్యక్షుడిగా దాసరి శీను



మెట్టు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న వైకాపా నాయకులు

కణేకల్లు, జనవరి 24 ప్రభాతవార్త:

కణేకల్లు మండలానికి చెందిన వైయస్ఆర్సిపి నాయకుడు దాసరి శీను ని రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్టియుఎస్ విభాగం అధ్యక్షులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ ఎపార్టీవ్ట అధిష్టానం ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు దాసరి శీను మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాయదుర్గం వైయస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి, అనంతపురం జిల్లా వైయస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు అనంతవెంకటరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైయస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, దాసరి శీను, రచ్చుమర్రి నాగరాజు, మారేంపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవంలో పాల్గొన్న వైసిపి నియోజకవర్గం ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి



పూజల్లో పాల్గొన్న దీపిక వేణురెడ్డిలు

చిలమత్తూరు, జనవరి 24 ప్రభాతవార్త

మండలంలోని పలగలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయంలో శుక్రవారం శ్రీసీతారాముల మూలవిరాట్టు ప్రతిష్ఠతో పాటు స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో వైసిపి నియోజకవర్గం ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ఆలయ అర్చకులు దీపిక వేణురెడ్డిలను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ శివ, మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, స్థానిక సర్పంచు బందేపల్లి శంకర్రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్గౌడ్, జిల్లా కార్యదర్శులు తిప్పేరుద్రయ్య, మనేసముద్రం గిరి, జిల్లా స్పోక్స్ పర్సన్ కొల్లకుంట శివశంకర్రెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు లోకేష్ వాల్మీకి, పలగలపల్లి రామిరెడ్డి, సానే రంగారెడ్డి, కౌన్సిలర్లు రామచంద్ర, చంద్రశేఖర్రెడ్డి, సి.రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జీ తెలుగు సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం

## - జనవరి 27న ప్రారంభం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు

అనంతపురం కల్చరల్, జనవరి 24 ప్రభాతవార్త

జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్లతో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రజలకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్‌తో ఆకట్టుకుంటోందన్న జీ తెలుగుమరో కొత్త సీరియల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచి హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. ప్రతిభా వంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఈ దారావాహిక జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ్, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముం దతా జ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కళ్యా ణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భు తమైన కథాంశం ఆసక్తికరమైన మలుపుల తో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్‌లో మీరూ తప్పక చూడండి.



ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ పోస్టర్

# విద్యార్థుల ప్రాణాలు పోయినా నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడని ఆర్ఐఓ..?

## - ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి న్నిటిరోజున గురువారం భవనంపై నుంచి దూకి మరణించడం జరిగింది. మరణానికి కారణమైన నారాయణ విద్యా సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నారాయణ విద్యా సంస్థలకు వత్తాసుగా పని చేస్తున్న ఆర్ఐఓ వెంకటరమణనాయక్‌ను సస్పెండ్ చేయాలని శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రాణాలు కాపాడడంలో నారాయణ విద్యా సంస్థలకు లేదని మండి పడ్డారు. కావున ఆర్ఐఓ తక్షణమే స్పందించి నారాయణ విద్యా సంస్థల యాజమా న్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కళాశాలను సీజ్ చేయా నలి డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గిరి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్, ఏఐ ఎస్ఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వి తదిత రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

# ఒలంపియాడ్ జాతీయ స్థాయి విజేతగా మాంటిస్సోరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో పతకాల పంట పండించారు. యూనిఫైడ్ కౌన్సిల్‌వారు దేశ వ్యాప్తంగా 50వేల మంది విద్యార్థులకు నిర్వహించిన జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ పరీక్షలో (యుఐజికె) మాంటిస్సోరి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఎ.సన్నిధి జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి స్వర్ణ పతకం, లాప్‌టాప్ గెలుపొందింది. అంతేకాకుండా 5వ తరగతి విద్యార్థులు ఎం.పృథ్వీరాజ్, జి.జ్ఞానేశ్వరి జాతీయ స్థాయిలో వరుసగా 7వ ర్యాంక్, 13వ ర్యాంక్, 8వ తరగతి విద్యార్థిని జాతీయ స్థాయి 5వ ర్యాంకుతోపాటు బంగారు పతకాలు, నగదు బహుమతులు, ప్రశంసా పాత్రలు చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సి.సర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే జనరల్ అవేర్‌నెస్, కరెంట్ అఫైర్స్, లైఫ్ స్కిల్స్ వంటి వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ విజయం సాధ్యమ య్యిందన్నారు. తమ విద్యార్థులు నేషనల్ అచీవర్స్‌గా గుర్తింపు పొందడం హర్షణీయమన్నారు. విజేతలను పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు వారి తల్లి దండ్రులు అభినందించారు.




విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

# .ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత



: అనంతను సన్మానిస్తున్న శ్రీనివాస్ గురు దత్తా



అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మన్సూర్ బాషా

అనంతపురం సిటీ, జనవరి 24 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగర అనుబంధ సంఘాల అధ్యక్షులకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. అనంతపురం అర్బన్ అనుబంధ రంగాల అధ్యక్షులుగా నియమితులైన పులువు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వాణిజ్య విభాగం నగరాధ్యక్షులు మంజునాథ్, యువజన విభాగం అధ్యక్షులు శ్రీనివాస్‌గురుదత్తా, ఎస్‌పి విభాగం అధ్య క్షులు గుజ్జల శివయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షులు షేక్ మన్సూరు బాషా, ఐటి విభాగం నగరాధ్యక్షులు పవన్‌కుమార్ వేరువేరుగా జిల్లా అధ్యక్షులు అనంతను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. ఈసం దర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత మాట్లాడుతూ.. ఏడు నెలల పాలనలోనే కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజల పక్షాన కూటమి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు వైసీపీ తరపున పోరాడుదామని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంకి పని చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత కౌలు రైతు గుండెపోటుతో హఠాన్మరణం

కూడేరు, జనవరి 24 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో దళిత యువ రైతు మిద్దె రామకృష్ణ గుండె నొప్పితో గురువారం అర్ధరాత్రి మరణించినట్లు మృతు ని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు మిద్దె రామకృష్ణ గతంలో గ్రామ సచివాలయ వాలెం టీరుగా పని చేసేవాడని ఆయన రెండు ఎకరాలు భూమి ని కౌలుకు తీసుకొని పంటలు పండించేవాడని, గురువారం వరిమడిని పంట సాగు చేయడానికి దుక్కిదున్ని సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి రాగా ఆకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో విషయా న్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా ఇంటి దగ్గరే ఒక్కసారిగా కుప్పకూలి క్రింద పడిపోవడంతో రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ, మృతుని తమ్ముళ్లు మిద్దె పరంధామ, మిద్దె ఆనంద్ సమీప బంధువులు గమనించి వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో తరలించారు. ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు విలేకరులకు తెలిపారు. మిద్దె రామకృష్ణ(38) మరణిం చిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచు ఎక్కులూరి చిన్న రంగారెడ్డి వైఎస్ఆర్‌సిపి నాయకులు మృతుని నివాసం దగ్గరకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను మృతుని భార్య ను పరామర్శించి ఓదార్చారు. సంస్కారాలకు సంబంధించి 7వేలు సర్పంచు అందజేశారు. మిద్దె రామకృష్ణ మరణం తీరని లోటుగా ఎం.ఎరి స్వామి, దళిత నాయకులు కుంటప్ప, వన్నూరప్ప, ఎల్‌సి సంగప్ప, దాసరి గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పల్లెక గారి ఎర్రిస్వామి, పూలకుంట నరేష్‌లు వ్యాఖ్యానించారు. రాష్ట్రప్రభుత్వం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వేడుకున్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# నారాయణ కళాశాలను సీజ్ చేయాలి

## - ఐక్య విద్యార్థి సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

న్నిటి రోజు గురువారం నారాయణ కళాశాలలో జరిగినటువంటి దుర్ఘటనపై స్థానిక సోమలదొడ్డిలో ఉన్నటువంటి నారాయణ కళాశాలలో నారాయణ కళాశాలను సీజ్ చేయాలని కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న ఆర్ఐఓని సస్పెండ్ చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులపై ఫీజుల భారంతో విద్యార్థులను చిత్రహింసలు పెడు తున్న నారాయణ యాజమాన్యంపై, ఒక అధికారిగా కాకుండా ఇన్ ఫార్మర్‌గా పని చేస్తున్నటువంటి ఆర్ఐఓని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడబోమి హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జెఏసి జిల్లా ధ్యక్షులు అమర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# ఇళ్ల నిర్మాణ లబ్దిదారులకు బిల్లులు పడవు అయినా వాటిని పూర్తి చేయించే బాధ్యత అధికారులదే

## - హౌసింగ్ అధికారుల రివ్యూ సమావేశంలో పిడి శైలజ

కూడేరు, జనవరి 24 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రం లోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మం డల వ్యాప్తంగా నిర్మించుకుంటున్న ప్రభుత్వ ఇళ్లపై వివిధ శాఖల అధికారులతో హౌసింగ్ పిడి శైలజ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు బిల్లులు పడకపోయినా వారి తో నిర్మాణాలు పూర్తి చేయించాలని అవగాహనా రాహిత్యంతో హౌసింగ్ అధికారులను ఇబ్బంది పెట్టే దిశగా పొంతన లేని ప్రశ్నలతో ఇష్టానుసారం పత్రికా విలేకరుల ముందే మాట్లాడినట్లు సమాచారం. విలేకరి ప్రశ్నలకు బిల్లులు ఇవ్వకుండా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించామని అధికారులపై ఒత్తిడి తెస్తే ఎలా అని అడిగితే అది వారి బాధ్యతే అని సమాధానం చెప్పకుండా దాటవేసిందని సమాచారం. మండల కేంద్రంలో హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులకు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఏ మాత్రం సహకరించకపోగా, పంచాయితీరాజ్ శాఖ వారి ఒత్తిడే ఎక్కువగా ఉందని మాకు పని ఎక్కువగా ఉన్నందున మేము హౌసింగ్ పనులు చేయలేమని బాహాటంగానే చెబుతున్నారు. ఇటు హౌసింగ్ అధికారులు మాకు ఎటువంటి ఆధారాలు లేకుండా ఇవ్వకుండా ఇంజినీరింగ్ అసిస్టెంట్లతోనే వర్క్‌లు చేయించుకోమంటే మా వల్ల కాదంటున్నారు. హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో కూడా కూడేరు మండలానికి పర్మినెంట్ ఏఈ హనుమప్ప ఉన్నప్పటికీ అతనికి డివిజనల్ ఇంజినీర్‌గానుఅదనపు బాధ్యతలు ఉండగా మరలా అతనికే గుంతకల్లు డివిజన్ హెడ్ గాను, మరో బాధ్యతను మోపడంతో ఈ మండలంలో కుదురుగా ఉండి పని చేయించలేకపోతున్నాడని తెలిసింది. ఇప్పటికైనా పై అధికారులు హౌసింగ్ అధికారులతోపాటు ప్లాట్లను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



హౌసింగ్ అధికారుల రివ్యూ సమావేశంలో మాట్లాడుతున్న పిడి శైలజ

# నారాయణ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో (గురువారం) నారాయణ జూనియర్ కళాశాలలో ఫీజుల ఒత్తిళ్లు భరించలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రతిభ ఎఐఎస్ఓ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ.. నారాయణ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న చరణ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసు కోవడం జరిగింది. దీని మీద పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేరు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మౌనిక, గంగాధర్, నవీన్, ఈశ్వర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

# ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ యూనియన్ (ఎఐటియుసి) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లా మీటర్ రీడర్స్ క్యాలెండర్ ఈ రోజు శుక్రవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగి ంది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా రాజేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. మీటర్ రీడర్స్‌కి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణుడు, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియర్ నాయకులు రమాదేవి, ఏఐటియుసి నాయకులు దుర్గాప్రసాద్, మీటర్ రీడర్స్ యూని యన్ రాష్ట్ర కోశాధికారి రమేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, అనంతపురం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయకులు దస్తగిరి, సలీం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కల్లుగీత కులాలకు 14 మద్యం షాపులులాటరీ పద్ధతిలో పారదర్శకంగా షాపుల కేటాయింపు ప్రక్రియను నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం ఓల్డ్ టౌన్, జనవరి 24 ప్రభాతవాజ్జిల్లాలో కల్లుగీత కులాలకు చెందిన 14 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అందులో భాగంగా శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 14 మద్యం షాపులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ అనంతపురం జిల్లాలో కల్లుగీత కులానికి సంబంధించి కేటాయిం చిన 14 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గంలో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ, గౌండ్ల, కాలాళీ ఐదు ఉప కులాల కు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించామని తెలియజే శారు .ఇందులో గౌడ్‌లకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, గుత్తి రూర ల్ మండల్, ఈడిగలకు గుంతకల్, రాయదుర్గం, గుత్తి, కళ్యాణ దుర్గం ము న్సిపాలిటీలు, కంబదూరు,గుమ్మగట్ట, బెలుగుప్ప, రాప్తాడు గుంతకల్లు రూర ల్ మండలాలకు, కాలేలకు తాడిపత్రి మున్సిపాలిటీ, గౌండ్లలకు డి.హరే హాల్, గౌడ్‌లకు రాయదుర్గం రూరల్ మండల్‌నకు ఇలా మున్సిపాలిటీ లకు, మండలాలకు మొత్తం 14 షాపులను కేటాయించబడ్డాయి. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబంధించిన పెద్దలు, సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించహించారు. షాపుల కేటా యింపుపై ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ పి. నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరిండెంట్ బి. రామ మోహన్ రెడ్డి, ఏ ఈ ఎస్ రేవతి,ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, కల్లుగీత కులాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి, నిజాయితీగా పనిచేస్తాను

## రాష్ట్రంలోనే బీసీ స్టడీ సర్కిల్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాము - నూతన బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సుమన జయంతి

అనంతపురం న్యూటౌన్, జనవరి 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా బి.సుమన జయంతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొన్ని సంవత్సరాలుగా డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో బీసీ వేల్ఫేర్ డీడీనే డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. పంచాయతీ రాజ్ శాఖలో అనంతపురం డిఎల్‌పిఓగా పనిచేస్తున్న బి.సుమన జయంతిని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ గురువారం జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, బీసీ వేల్ఫేర్ డీడీలను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.

శుక్రవారం నూతన డైరెక్టర్‌కు బీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ వార్తతో మాట్లాడుతూ...తనది శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సొంత ఊరు అని, తాను 2005లో పంచాయతీ రాజ్ శాఖలో ఈఓఆర్డీగా పెనుకొండలో జాయిన్ అయ్యి అక్కడ 11 సంవత్సరాలు పనిచేశానని, ఆ తర్వాత సోమందేపల్లిలో నాలుగేళ్లు, అనంతపురం రూరల్ మండలంలో కొన్ని నెలలుగా, బుక్కపట్నంలో ఏడాది పాటు పనిచేసిన తర్వాత 2020లో డీఎల్‌పీవోగా పదోన్నతి పొంది చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యానని, తిరిగి 2022 జూలైలో అనంతపురం డీఎల్‌పీవోగా బదిలీ అయ్యానని, అక్కడ పనిచేస్తూ ఫారిన్ సర్వీస్ కింద బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిం దన్నారు. తనకు ఇంకా పదేళ్లు సర్వీసు ఉంద న్నారు. ఇప్పటి వరకు పనిచేసిన సర్వీ సులో ఎక్కడ అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా నిజాయి తీగా పనిచేశానని, రిటైర్డ్ అయ్యేంత వరకు కూడా ఇదే విధంగా నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్‌లో అక్కడక్కడ పెచ్చులు ఊడటంతో వర్షపు నీరు కారుతుందని, మరుగుదొడ్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదని, ఇంకా ఎక్కడెక్కడ మరమత్తుల పనులు అవసరమో ఇంజనీర్ ద్వారా అంచనాలు వేయించి, నిధులు కోసం ఉన్నతాధికారుల ద్వారా బీసీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి బీసీ స్టడీ సర్కిల్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.



డీఎల్‌పీవో బి.సుమన జయంతి



డీఎల్‌పీవో బి.సుమన జయంతి

# కక్కలపల్లి కాలనీ పంచాయితీలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తాం

## మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్,మాజీ కన్వీనర్ జయకృష్ణ,కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్,జనవరి24ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని రాజహంస గోల్డెన్ హోమ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేస్తామని మాజీ జెడ్పీటిసి వేణుగోపాల్,మాజీ కన్వీనర్ జయకృష్ణ,స్టోర్ డీలర్ రామాంజినేయులు పంచాయితీ కార్యదర్శి యు. హిదయతుల్లా పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీ రాజహంస గోల్డెన్ హోమ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు లేక అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయంను నాయకులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకపోవడంతో ఆమె వెంటనే అక్కడ సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని నాయకులను,పంచాయితీ కార్యదర్శిని ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు టిడిపి నాయకులు,పంచాయితీ కార్యదర్శి గురువారం రాజహంస గోల్డెన్ హోమ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించి అక్కడి ప్రజలకు తప్పకుండా ఇక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీత సహయ సహకరాలతో రూ.5లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీలోని రాజహంస గోల్డెన్ హోమ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో ప్రజల ఇబ్బందులను ఏమ్మెల్యే దృష్టికితీసుకపోవడంతో ఆమె వెంటనే స్పంది ంచి రాజహంస గోల్డెన్ హో మ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కార్యదర్శికి,టిడిపి నాయకులను ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు రూ.5ల క్షలతో రాజహంస గోల్డెన్ హో మ్స్ నుంచి చమన్ ఫంక్షన్ హాల్ వరకు సిసి రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పరిటాల సునీత సిఎం ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,స్థానిక ప్రజలు ,సచివాలయ కార్యదర్శి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కక్కలపల్లి కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటుకు ప్రజలతో చర్చిస్తున్న దృశ్యం.

# లింగవివక్షతపై అవగాహన సదస్సు

గార్లదిన్నె జనవరి 24ప్రభాత వార్త :జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని మర్తాడు జెడ్పీ హైస్కూలు నందు డాక్టర్ దిలీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఆడ పిల్లల పైజరుగుతున్న వివక్షత గురించి తెలియజేశారు ..సమాజంలో ఆడ, మగ ఇద్దరిని సమానంగా చూడాలని లింగవివక్షత చూపకుండా ఆడపిల్లలను బ్రతకనివ్వాలని తెలిపారు.. అందుకు సంబంధించిన చట్టాల గురించి అనగా లింగవివక్షత చట్టం 1994లో ప్రారంభమై 1996 లో అమల్లోకి వచ్చిందన్నారు..ఈ చట్టం ప్రకారం పిండస్త గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే దానిని ప్రోత్సాహించినవారికి,నిర్ధారణ చేసిన వారికి జరిమానా మరియు జైలు శిక్ష విధించడం జరుగుతు ందన్నారు..ఈ చట్టం ప్రకారం మొదటి సారి తప్పు చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష,పది వేల రూపాయల జరిమానా విధిస్తర్నారు..అలాగే రెండవ సారి తప్పుచేస్తే 5 సంవత్సరాల జైలు శిక్ష,50 వేల రూపాయల జరిమానా విధిస్తారని పేర్కొన్నారు..జన్యుపరంగా మగవారిలో వై క్రోమోజోమ్ ఆడవారి ఎక్స్ క్రోమోజోమ్ తో కలిస్తే మగబిడ్డ పుడతారని,మగవారి ఎక్స్ క్రోమోజోమ్ ఆడవారి ఎక్స్ క్రోమోజోమ్ తో కలిస్తే ఆడబిడ్డ పుడతారని తెలిపారు..కాబట్టి జన్యుపరమైన అంశం ద్వారా ఆడబిడ్డ పుట్టడానికి మగవారి క్రోమోజోమ్ ల పై ఆధారపడి ఉంటుందన్నారు..ఈ విషయం అవగాహన లేక కేవలం స్త్రీలను నిందించడం ఎంత మాత్రం సబబు కాదని అవగాహన ద్వారా తెలియపరిచారు..ఏదైనా స్కానింగ్ సెంటర్స్‌లో లింగనిర్ధారణ పరీక్షలు జరుపుతూ ఉంటే టోల్ ఫ్రీ నెంబరు ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు,ఆరోగ్య విస్తారణాధికారి నాగేశ్వరయ్య,సూపర్ వైజర్లు విశ్వ నాథ్,గాయత్రి,ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలికలకు అవగా హన సదస్సు నిర్వహిస్తున్న దృశ్య

# అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోస్టర్ల ఆవిష్కరణ

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 24 ప్రభాతవార్తఅనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోస్టర్లను అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్ ఆవిష్కరించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అనంత ఫిల్మ్ సొసైటీ అధ్యక్షుడు రషీద్ భాషా ప్రముఖ యాంకర్ రమేష్ లు అర్బన్ బ్యాంక్ చైర్మన్ ను కలిసి అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లో నిర్వ హిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేసి చైర్మన్ చేత పోస్టర్లను ఆవిష్కరింపజేశారు ఈ సందర్భంగా జేఎల్ మురళీధర్ మాట్లా డుతూ నేటి యువత షార్ట్ ఫిల్ములపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తోందని ఇది పెడదోవన పట్టకుండా సామాజిక స్పృహ కలిగిన అంశాలు కానీ విహార యాత్రలకు సంబంధించిన అంశాలను కానీ షార్ట్ ఫిలిం రూపంలో రూపొందిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆ క్రమంలో వారికి ఈ ఫిలిం ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అనంత ఫిలిం సొసైటీ షార్ట్ ఫిల్మ్ లపై అవగాహన కలిగిస్తూ మంచి ప్రాధాన్యత కలిగిన అంశాలను వెలుగులోకి తెస్తుందని కొనియాడారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ జే.యల్ మురళీధర్

# చిన్నారి సాన్యా జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి పల్లె



జన్మదిన వేడుకల్లో పల్లె

ఓబుళదేవరచెరువు , జనవరి 24, ప్రభాత్తవర్త స్థానిక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి కుమార్తె సా న్యా జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఎస్సై స్వగృహంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మాజీ మంత్రితో పాటు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేంద్రా రెడ్డి ఇతర బంధు మిత్రుల మధ్య సానియా చేత కేక్ కట్ చేయించారు. అనంతరం చిన్నారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంజనప్ప, నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, బొడ్డు జయన్న, డాక్టర్ జాకీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి పిట్ల సుధాకర, చౌట కిష్టప్ప, మాజీ ఆప్షన్ నిజాం, మండోజి అరీఫ్ ఖాన్, ఎస్ అంజన్ రెడ్డి, బడిశం రామాంజనేయులు, మాజీ కన్వీనర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే విగ్రహాన్ని త్వరలోనే ప్రారంభిస్తాం

## - జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 24 ప్రభాతవార్త

భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయుని సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే విగ్రహాన్ని త్వరలో ప్రారంభిస్తామని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిష త్ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్ర హం పక్కన నూతనంగా ఏర్పాటు చేస్తు న్న సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని శుక్రవారం జడ్పీ చైర్మన్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.



సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

శింగనమల, జనవరి 24 ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మం డల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో తరిమెల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆరోగ్యం, శుభ్రత, భద్రత, బాల్య వివాహాలు అరికట్టుట, చిన్న వయస్సు లో వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే కష్టాలు, నష్టాలు విద్య ప్రాముఖ్యత,కౌమార దశలో వచ్చే ఆరోగ్య సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారంపై అవగాహన కల్పించారు. డాక్టర్ తేజశ్విని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, కెజిబివి సిబ్బంది, ఆరోగ్య కార్య కర్తలు, మమత, తిరుపాలమ్మ, శైలజా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీళ, భారతి తదితరులు పాల్గొన్నారు.



పో స్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

CHANGE OF NAME

I, Nagarimadugu Prathima (Old Name) w/o Pemmana Sreenivasula Reddy, 6-3-127-15 ,Flat No-403,Ram Nagar, opp. Water Tank, Shiri Park View Apartment, Anantapur -515001. Changing my name from Nagarimadugu Prathima (old name) to Pemmana Prathima (New Name). Henceforth, I am being called as PEMMANA PRATHIMA for all purposes.

(TH_HEERLAL)

CHANGE OF NAME

I, Pemmana Sreenivasa Reddy (old Name) s/o P.Bala Narayana Reddy, 6-3-127-15, Flat no 403,Ram Nagar, opp.water tank, Shiri park view apartment, Anantapur- 515001 Changing my name from Pemmana Sreenivasa Reddy (old Name) to Pemmana Sreenivasula Reddy (New name).Henceforth, I am being called as PEMMANA SREENIVASULA REDDY for all purposes.

# అరాచకశక్తులకు ఎదురు నిలిచిన దమ్మున్న వ్యక్తి పరిటాల రవి.. ఎంపీ పార్థసారథి

**- టిడిపి కార్యకర్తల్లో ధైర్యాన్ని నూరు పోశారు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు - పెనుగొండలో పరిటాల రవి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా మంత్రి సవిత - పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకల్లో జిల్లా నేతలు ఘన నివాళి**


మాట్లాడుతున్న హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి


మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నాయ కుడు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు


జిల్లా నేతలతో ఎమ్మెల్యే పరిటాల సునీత


ఘాట్ వద్ద నివాళు లర్పిస్తున్న ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అనంతపురం, జనవరి 24, ప్రభాతవార్త బ్యూరో
దివంగత నేత మాజీమంత్రి పరిటాల రవీంద్ర దౌర్జన్యపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని, టిడిపి కార్యకర్తలకు అండగా నిలిచారని, పరిటాల రవి ఒక వ్యక్తి కాదు శక్తిని పలువురు జిల్లా టిడిపి నేతలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. పరిటాల రవీంద్ర ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నేతలు అభిప్రాయపడ్డారు. దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20 వర్ధంతిని పురస్కరించుకొని రామగిరి మండలం వెంకటాపురంలో భారీ జన సమూహం మధ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు జిల్లా నేతలు తమ ప్రసంగాల్లో పరిటాల రవీంద్రతో తమకున్న అనుబంధాన్ని నెమరేసుకు న్నారు.. నేతలు ప్రసంగాలు వారి మాటల్లోనే ఇలా ఉన్నాయి.. ఈ సందర్భంగా హిందూపురం ఎంపీ బికే పార్థ సారథి మాట్లాడుతూ1993 ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చాలా కష్ట కాలమని.. ధర్మవరం, తాడి పత్రి, పెనుకొండ వంటి ప్రాంతాల్లో కనీసం జెండా పట్టుకునే వారు లేకుండా పోయార న్నారు. ఇక్కడి అరాచక శక్తులకు ఎదురు నిలబడే వారు ఎవరు న్నారని చూసినప్పుడు.. ఒక్క పరిటాల రవి మాత్రమే కనిపి ంచారన్నారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి ఒంటి చేత్తో గెలవడమే కాకుండా... జిల్లా టీడీపీని ముం దుకు తీసుకెళ్లారన్నారు. 1995లో నన్ను జడ్పీ ఛైర్మన్ గా చేసింది కూడా పరిటాల రవేనని గుర్తు చేసుకు న్నారు. మనకు అండగా నిలిచిన వ్యక్తిని ఎప్పటికీ మర్చిపోకూడదని.. పదవులు ఈ రోజు ఉంటాయి.. రేపు పోతాయని.. మాట, వ్యక్తిత్వం శాశ్వత మన్నారు. మాట ఇస్తే దాని కోసం ఎంత దూరమైన నిలబడే వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఏరు దాటాక తెప్ప తగిలేసే రాజకీయాలు నేడు చూస్తున్నా మన్నారు. మన కోసం పని చేసిన కార్యకర్తల్ని విస్మరిస్తే.. భవిష్యత్ మూల్యం తప్పద న్నారు. పరిటాల రవి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు...

**పెనుకొండలో పరిటాల రవి విగ్రహం ఏర్పాటు చేస్తాం.. మంత్రి సవిత :** బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవంగా పరిటాల రవి నిలిచారని.. అందుకే ఆయన మరణించి 20ఏళ్లైనా ప్రజలు ఇంతటి అభిమానం చూపిస్తున్నారన్నారు. ఈ రోజు ఈ ప్రాంతంలో ఇంత స్వేచ్ఛ కనిపిస్తోం దన్నా.. ఆడ బిడ్డలు ఇంత ధైర్యంగా ఉన్నారన్నా.. అది కచ్చితంగా రవి చేసిన పోరాటం వలనేనన్నారు. ఎదుటి వ్యక్తి శక్తి సామర్థ్యాలను అంచనా వేయడంలో రవికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. అందుకే ఆ రోజుల్లోనే నన్ను ఎంపీటీసీగా చేస్తానని తన తండ్రి వద్ద ప్రతిపాదన తెచ్చారన్నారు. రవికి అభిమానించే వారిని ప్రేమించడం తెలుసు.. ద్వేషించే వారికి ఎలా సమా ధానం చెప్పాలో కూడా తెలుసన్నారు. శ్రీకాకుళం ప్రాంతంలో కూడా పెనుకొండ పేరు చెబితే అది పరిటాల రవి నియోజకవర్గం కదా అంటు న్నారంటే ఆయన ఈ ప్రాంతంపై ఎలాంటి ముద్ర వేశారో చెప్పవచ్చు న్నారు. అందుకే పెనుకొండలో ఆయన విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. పరిటాల రవి మరణం తర్వాత సునీత ఓ వైపు కుటుంబ బాధ్యతలు మరోవైపు రాజకీయ బాధ్యతలు చూస్తూ ఎమ్మెల్యేగా మంత్రిగా రాణించడం మామూలు విషయం కాదన్నారు. ఆమె ఒక ధీర వనిత అని మంత్రి సవిత అన్నారు.

**పేదల ఆశా జ్యోతి పరిటాల రవీంద్ర... కాల్వ శ్రీనివాసులు :** తనకు వ్యక్తిగతంగా రవీంద్రతో ఉన్న చనువుతో రాజకీయ అంశాలపై చాలా సార్లు చర్చించామని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు గుర్తు చేసుకున్నారు. ఆపద సమయంలో పార్టీకి ఆయన కొండంత అండగా నిలుస్తూ పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నూరిపోశారన్నారు. జిల్లాలో కరువు నేపత్యంలో పేదలు తమ ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేయలేని పరిస్థితుల్లో వందలాది జంటలకు ఉచిత సామూహిక వివాహాలు జరిపించారని గొప్ప వ్యక్తి పరిటాల రవి అన్నారు.

**పరిటాల రవి ఒక వ్యక్తి కాదు.. ఒక శక్తి.. ఎమ్మెల్యే దగ్గుపాటి :** ఒకప్పుడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలంటేనే భయపడేవారని.. అలాంటి సమయంలో పరిటాల రవి అందరికీ ధైర్యాన్ని నింపారని అనంత పురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆ రోజు జిల్లాలో పార్టీ నిలబడి ందంటే పరిటాల రవి వల్లనేనన్నారు. 20వ వర్ధంతి కాదు.. 100 వర్ధంతులైనా ఈ జనాభిమానం తగ్గదని.. ఆ పేరు అంటే ఒక వ్యక్తి కాదని.. ఒక శక్తి అన్నారు.

**పరిటాల ఆశయాలు చాలా గొప్పవి.. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి :** ఒక వ్యక్తిపై ఇంత మంది ప్రేమాభిమానలు చూపిస్తున్నారంటే.. పరిటాల రవి ఎంత గొప్ప వ్యక్తో అర్థమవుతోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు పరిటాల రవీంద్ర అండగా నిలిచారని అలాంటి వ్యక్తి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. చివరి వరకు ఆయన ఇచ్చిన మాట కోసమే పని చేశా రని.. ఆయన ఆశయాలను వారి కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్తారన్నారు.

**జిల్లా పై పరిటాల రవిది చెరగని ముద్ర.. మాజీ మంత్రి పల్లె :** ఎంతో ధైర్యంగా ముక్కు సూటిగా వెళ్తూ జిల్లా రాజకీయాల్లో పరిటాల రవి చెరగమని ముద్ర వేసుకున్నారని.. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. పరిటాల రవీంద్ర తో 1993 నుంచి 2005 వరకు ఉన్న సన్నిహిత సంబంధాల్ని గుర్తు చేసుకున్నారు. అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ నాలుగు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఎన్నికల్లో పరిటాల రవీంద్ర తగిన పాత్ర పోషించారన్నారు.

**ప్రాణాలు తీస్తారని తెలిసిన వెనక్కు తగ్గలేదు..హనుమంతరాయ చౌదరి :** 2004లో అధికారం పోయాక.. శత్రువులు పొంచి ఉన్నారని తెలిసినా వెనక్కు తగ్గని ధైర్యవంతుడు పరిటాల రవి అని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. ఆయనతో నాకు ప్రత్యేకంగా చనువు ఉండేదన్నారు. కొన్ని రోజులు బయటకువెళ్లి ప్రాణాలు కాపాడుకోవాలని సూచిస్తే.. నేను వెళ్తే నా వాళ్ల అన్యాయం అవుతారని ధైర్యంగా నిలబడ్డారని.. అలానే ప్రాణాలు కూడా కోల్పోయారని గుర్తు చేసుకున్నారు.

**బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించారు.. తిప్పేస్వామి :** పరిటాల రవి ఎంతో మంది బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన వ్యక్తి అని మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ఆయన ఆశయాలు ఎంతో గొప్పవని.. అందుకే ఆయన ప్రజల్లో గుండెల్లో ఉన్నారు. పరిటాల సునీత, శ్రీరామ్.. రవి ఆశయాలను కొనసాగిస్తున్నారని తిప్పేస్వామి అన్నారు..

# పరిటాల రవి తెలుగుదేశం పార్టీ అందించిన సేవలు మరువలేం

**- ఆయన పేరు జిల్లాలో ప్రతినించేలా చేసుకున్నారు - పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పరిటాల రవి వర్ధంతి కార్యక్రమం**


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త
పరిటాల రవి తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణలతో కలిసి పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జోహార్ పరిటాల రవి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. పరిటాల రవి అనే పేరు కొన్నేళ్లపాటు ప్రతి ధ్వనించేలా చేసిన గొప్ప నాయకుడన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి, ఎంతో మందికి రాజకీయ జీవితం కూడా ఇచ్చారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం పార్టీకి ఎప్పటికీ లోటుగానే ఉంటుందన్నారు. పరిటాల రవి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడ ుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, టిడి పి జిల్లా అధికారప్రతినిధి సరి పూటి రమణ, డాక్టర్ సెల్ రా ష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం. లక్ష్మీప్రసాద్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాస్, మాజీ గ్రంథాలయ చైర్మ న్‌గౌస్ మొహిద్దీన్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, తెలుగు తమిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు వెంకటప్ప, మాజీ ఎం పిపి ఇస్మాయిల్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకు మార్, తెలుగు దేశం పార్టీ నాయకులు మణికంఠబాబు, తాటి మధు, లింగారెడ్డి, పవన్‌కు మార్, డిష్ ప్రకాష్, సరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధికారపు అడుగులకు మడుగులొత్తుతున్నారా..?

**ః చెరువుమట్టి తరలింపు, అక్రమనిర్మాణాలు, ఉపాధి పనులపై నిలదీత.**

**ః సర్వసభ్య సమావేశంలో అధికారులపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం.**


మాట్లాడుతున్న ఎంపీపీ ఉమాదేవి


అధికారులను నిలదీస్తున్న ఎంపీటీసీ సభ్యులు నాగరాజు

తాడిపత్రి, జనవరి 24, ప్రభాతవార్తః
చెరువుమట్టి అక్రమ తరలింపు, పంచాయతీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, ఉపాధి పనుల్లో అక్రమాలు చూసీచూడనట్లు వదిలేస్తూ అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొ త్తుతున్నారా అంటూ ఆయా శాఖల అధికారులను ప్రజా ప్రతిని ధులు నిలదీశారు. యాడికిలోని మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పలువు రు ప్రజా ప్రతినిధులు పాల్గొని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సారవం తమైన మట్టిపేరుతో రైతుల నెత్తిన అధికభారం పెడుతూ విచ్చల విడిగా తరలిస్తున్నా, దీనిపై జలవనరుల శాఖకు ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం లేదని ఎంపీపీ ఉమాదేవి పేర్కొన్నారు. మేము ఫిర్యాదు చేసిన తర్వాత నామ మాత్రపు దాడిచేసి జలవనరుల శాఖ ఏఈ రెండు వాహ నాలను మాత్రమే స్వాధీనం చేసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం, ఆ తర్వాత వేలాది వాహనాలతో మట్టిని తోడేయడం వాస్తవం కాదా అని, మట్టి తరలింపు సక్రమమైతే ఆ రెండు వాహనాలపై కూడా ఆ అధికారి పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయాలని ఆమె ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి వస్తుందనే జలవనరుల శాఖ అధికారులు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారని ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో, ఈఓఆర్డీల కార్యాలయల ఎదుటే కళ్ల ముంగిటే కోనరోడ్డు కూడలిలో ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నా కళ్లకు గంతలు కట్టుకొని ఉన్నారా అంటూ ఎంపీపీ అధికారు లను నిలదీశారు. కళ్లెదుటే అక్రమ నిర్మాణాలు ఆపలేని అధికారులు గ్రామం లో చిన్న చిన్న ఆక్రమణలను ఎలా అరికడతారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన మరో వైద్యున్ని నియమించాలని, చెరువు మట్టి అక్రమ తరలింపును అధికారులు నిలువరించాలని ఎంపీటీసీ సభ్యులు నాగరాజు అధికారులను కోరా రు. యాడికి- తూట్రాళ్ల పల్లికి పూర్వమున్న బండిరస్తా బాగుోసం ఉపాధి పనులను విని యోగించమని ఏపీఓను కోరితే ఎటువంటి ప్రయోజనం లేని గుట్టల్లో పనులు కల్పిస్తు న్నారని, సర్పంచుల ఆమోదం లేకుండా తమ పంచాయతీలో ఇష్టారీతిన పనులు చేపడుతున్నా ఈవోఆర్డీ ఏమి చేస్తున్నారని తూట్రాళ్లపల్లి సర్పంచి సంజీవ రాయుడు అధికారులను నిలదీశారు. ఈ సర్వసభ్య సమావేశానికి చాలా మంది ప్రజాప్రతినిధులతో పాటు పలువురు మండల స్థాయి అధి.కారులు కూడా ఆసక్తి చూపకపోవడం గమనార్హం. సమావేశానికి హాజరైన వారిలో వైస్ ఎంపీపీలు చెన్నప్ప, హసీనాబేగం, సర్పంచులు కంబగిరి స్వామి, రుక్మాం గదరెడ్డి, ఉపసర్పంచి కాసా చంద్రమోహన్, రామలక్ష్మమ్మ, ఎంపీటీసీ సభ్య లు నాగమణి, వెంకటనాయుడు, తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీవో వీరరాజు, ఈవోఆర్డీ శశికళ, వైద్యులు పరమేష్, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# యాడికిలో నకిలీ జనన ధృవీకరణాల అలజడి?

**ః పేదల అవసరం..అక్రమాలకు అవశాకంగా మారిన తీరు**

**ః రూ. 2 వేలు వసూలు చేస్తూ నకిలీవి అంటగడుతున్న వైనం**


నగరూరుకు చెందిన అమృతపేరుతో జారీ అయిన జనన ధృవీకరణపత్రం


లక్షుంపల్లికి చెందిన బాలకుళ్లాయప్ప పేరుతో మంజూరైన జనన ధృవీకరణ పత్రం

యాడికి(తాడిపత్రి), జనవరి 24, ప్రభాతవార్తః అపార్ కోసమో, పుట్టిన తేది సవరణ కోసమో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ప్రయి వేటు పాఠశాలల్లో వివరాల నమోదులో సవరింపు కోసం గతంలో జారీచేసిన జనన ధృవీకరణ పత్రాలు లేని విద్యార్థుల అవస్థలు అలవి కావడం లేదు. సవాలక్ష కొర్రీలేస్తున్న రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేయలేక జనం దగ్గరిదారి ఏదైనా ఉందా అని వెతుక్కుం టున్న నేపథ్యంలో బయట కొందరు నెట్ సెంటర్ నిర్వహకులు?వీరికి వలవేస్తున్నారు. అంతా మేమే చూసు కుంటాం రూ. వెయ్యి నుంచి రూ. 2 వేల వరకు జేబులో పెడితే ఆన్‌లైన్‌లోనే జనన ధృవీకరణ పత్రం మంజూరయ్యేలా చూసుకుంటామని గారడీ చేస్తుండటంతో అమా యక ప్రజలు మోసపోతున్నారు. వారం, పది రోజులకే ఆన్‌లైన్‌లో పక్కాగా ముద్రించి జనన ధృవీకరణ పత్రం తమకు ఇస్తుంటే వాటిని మురిసిపోతూ తీసుకొని ఆధార్ నమోదు కేంద్రం వద్దకు వెళితే నోట్లో వెలక్కాయపడ్డ చందంగా పరి స్థితి మారింది. అవి నకిలీవని, వాటిని స్కాన్‌చేసి ఆధార్ కార్డులో వివరాల సవరణకు పంపితే తమకు జరిమానా పడుతోందని, ఎవరో చేసిన తప్పుకు తాము తిప్పలు పడాల్సి వస్తోందని ఆధార్ నమోదు కేంద్ర నిర్వాహకులు వాపోతున్నారు. ఇలాంటి నకిలీ జనన ధృవీకరణ పత్రా లు నగరూరు, చందన, లక్షుంపల్లి,?చింతలచెరువు తదితర గ్రామాల విద్యార్థులకు యాడికి మండలంలోని నెట్ సెంటర్‌లోనే తయారు చేసి ఇస్తున్నట్లు, ఇవన్నీ కర్నూలు సర్వజన ఆసుపత్రిలో మంజూరైట్లు ముద్రి తమై ఉండటం విశేషం. ఇంత జరుగుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు వీటిపై దృష్టి సారించ కపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

# కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు పచ్చజెండా.

**ఫిబ్రవరిలో మంజూరుకు సీఎండీ హామీ - విద్యుత్ అధికారులతో కాలవ సమీక్ష, అనంతపురం**


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు

అనంతపురం, జనవరి 24, ప్రభాతవార్త బ్యూరో
కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ట్రాన్స్ కో పచ్చజెండా ఊపింది. ఫిబ్రవరి ఆఖరిలోపు కొత్త సర్వీసుల మంజూరుకు ట్రాన్స్ కో సిఎండి హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అనంతపురం లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ట్రాన్స్ కో అధికారులతో సమీక్షించారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 2023 నుండి 2410 వ్యవసాయ విద్యుత్తు సర్వీసులు పెండింగులో ఉన్నాయని అధికాలకు ఆయన వివరించారు. ధరఖాస్తుదారుల ఇబ్బందులు వెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. ట్రాన్స ఫార్మర్స్, విద్యుత్ పోల్స్, తెగల కొంతతో కొత్త వాటికి అనుమతులు ఆలస్యం అవుతున్నాయని అధికారులు తెలియచేశారు. దాదాపు రెండేళ్లకు పైగా పెండింగులో ఉంచటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కాలవ సూచించారు. వెంటనే దీర్ఘకాలిక దరఖాస్తులు మంజూరు చేయాలని కోరగా... పై స్థాయి నుండి అనుమతులు రాగానే పనులు చేపడతామని వివరించారు. ఈ విషయమై ట్రాన్స్ కో సిఎండి సంతోష్ తో నేరుగా ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో వీలైనన్ని ఎక్కువ సర్వీసులు ఫిబ్రవరి నెలాఖరికి మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలో 14 సబ్ స్టేషన్లు మంజూరుకాగా కేవలం రెండు మాత్రమే ప్రారంభించారని ఎమ్మెల్యే వివరించారు. మిగిలిన సబ్ స్టేషన్లు త్వరితగతిన మంజూరు చేస్తూ పనులు జరిగేలా చూడాలని కోరారు. వీటిలో నెమకల్లు, బాదన హల్, కాలేకుర్తి, ఎర్రగుంట్ల అత్యంత ప్రాధాన్యత కింద చేపట్టాల్సి ఉందన్నారు. స్థానికంగా భూ సేకరణ, ఇతరాత్ర అంశాలు తా ము చూసుకొంటామని కనీసం ఈ నాలుగింటిని త్వరగా మంజూరు చేయించా లన్నారు. ఆలాగే వివిధ ప్రాంతాల్లో కొత్త విద్యుత్ విస్తరణ పనులు కోసం అదనపు ట్రాన్ఫార్మర్స్, పోల్స్, కేబుల్ మంజూరుపై ఆయన చర్చిం చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సిఎండి సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా అనుమ తులు ఇప్పించటానికి ప్రయత్నం చేస్తామన్నారు. సమావేశంలో ట్రాన్స్ కో ఈఈ శేషాద్రి శేఖర్, ఏడీఈ శ్రీనివాసులు, భాస్కర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో కల్లుగీత కులాలకు 14 మద్యం షాపులు

**- లాటరీ పద్ధతిలో పారదర్శకంగా షాపుల కేటాయింపు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**


లాటరీ పద్ధతి నిర్వహిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్


కలెక్టర్‌కు పూల మొక్క అందచేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 24 ప్రభాతవార్త
జిల్లాలో కల్లుగీత కులాలకు చెందిన 14 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 14 మద్యం షాపులను జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని కల్లుగీత వారికి సంబంధించి కేటాయించిన 14 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గంలో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ, గౌండ్ల, కలాళీ ఐదు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించడం జరిగింది. ఇందులో గౌడులకు అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్, గుత్తి రూరల్ మండల్, ఈడిగలకు గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలు, కంబదూరు, గుమ్మగట్ట, బెలుగుప్ప, రాపాడు, గుంతకల్లు రూరల్ మండలాలకు కలిలీలకు తాడిపత్రి మున్సి పాలిటీ, గౌండ్లకు డి.హీరేహాల్, గౌడలకు రాయదుర్గం రూరల్ మండల్‌కు ఇలా మున్సిపాలిటీలకు మండలాలకు మొత్తం 14 షాపులను కేటాయించారు. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు చెందిన పెద్దలు, సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. షాపులు కేటాయింపుపై ఎక్సైజ్‌శాఖ ధృవీకరణ పత్రాలను జారీ చేస్తుందని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఎక్సైజ్ పి.నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెంటెండ్ బి.రామమోహన్‌రెడ్డి, ఏఇఎస్ రేవతి, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, కల్లుగీత కులాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం సమస్య..మొదలుకాని కందుల కొనగోళ్లు..!

**-మార్క్‌ఫెడ్ నిర్ధేశించిన తేమ 12శాతంగా నమోదు కాని వైనం - 15శాతం పైనే నమోదవుతుండటంతో ఏర్పడుతున్న ఇబ్బందులు**

**- నిబంధనలు సడలింపునకు మార్క్‌ఫెడ్ అధికారుల నిర్ణయం - నేటి నుంచి ఉరవకొండలో కొనగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం**


: కందుల రాసి దృశ్యం


యంత్రంలో కందుల తేమ శాతం 15కు పైనే కనిపిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 24 ప్రభాతవార్త
అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటిగా ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కందుల కొనగోలు కేంద్రంలో గురు, శుక్ర వారాల్లో ఒక్క క్వింటాల్ కందుల కొనగోళ్లు కూడా జరుగలేదు. ప్రభుత్వం నుండి ఆర్థిక అనుమతులు రాలేదని మార్క్‌ఫెడ్ దా దాపు నెలన్నర ఆలస్యంగా కందుల కొనగోలు కేంద్రం ప్రారంభించగా కందుల నాణ్యతపై మార్క్‌ఫెడ్ పెట్టిన నియమ నిబంధనలు కొనగోళ్లు ప్రారంభిం చడానికి అవరోధంగా మారుతున్నాయి. ముఖ్యంగా తేమ శాతం 12కు లోపల ఉండాలని పెట్టిన నిబంధనలతో ఇటు రైతులు, అటు ఉరవకొండలో కందుల సేకరణ బాధ్యతలు నిర్వహిస్తున్న పీఏసీఎస్ అధికారులు తలలు పట్టుకోవాల్సి వస్తోంది.

వివరాల్లోకి వెళితే ..ఉరవకొండ ప్రాంతంలో దాదాపు రెండు నెలల క్రితం నుండే కందిపంట కోతలు ప్రారం భంకాగా రైతులు పంట కోసి నూర్పిడి చేయించి మంచి ధర కోసం కల్లాలు, మార్కెట్ యార్డు, ఇళ్లవద్ద పంటను ఆరబెట్టుకొం టుండగా అనేక మంది రైతులు కర్నాటక రాష్ట్రం రాయచూతోపాటు కర్నూల్, రాయదుర్గం తదితర ప్రాం తాల్లో విక్రయించుకొంటున్నారు. అయితే మార్క్‌ఫెడ్ అధికారులు ఉరవకొ ండలో కందుల కొనగోలు కేంద్రాన్ని 23న ప్రారంభించి రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్న రైతులవద్ద ఉన్న కందుల నిల్వల తేమ శాతాన్ని యంత్రం ద్వారా పరిశీలించగా ప్రతి రైతువద్ద 15శాతం పైనే తేమ నమోదు అవుతుండటంతో ఏం చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకొం టు న్నారు. మార్క్‌ఫెడ్ నిర్ధేశించి కందుల నాణ్యతా ప్రమాణాలను ఒకసారి పరిశీలిస్తే.. తేమ శాతం 12 కంటే తక్కువ ఉండాలి. ఇతర వ్యర్థ పదార్థాలు 2శా తం, ఇతర తినదగిన గింజలు 1శాతం, ఇతర పంట గింజలు 3శాతం, దెబ్బతిన్న గింజలు 3శాతం, ముతక/పూర్తిగా తయారుగాని గింజలు 3శాతం, పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన /విరిగిన గింజలు 3శా తం, పురుగు కట్టిన గింజలు 3శాతం లోపు ఉండా లని నిబంధనలు ఉన్నాయి. ఒక్క రైతు వద్ద ఉన్న కందుల నిల్వల్లో కూడా తేమశాతం 12గా నమోదు కాకపోవడంతో ఏం చేయాలో అర్థంకాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే గురువా రం మార్క్‌ఫెడ్ గోదాముల అధికారులు ఉరవకొండకు వచ్చి స్థానిక పీఏసీఎస్ అధికారుల సమక్షంలో కందుల నిల్వల తేమశాతం పరిశీలించి నాణ్యతా ప్రమాణాల్లో ముఖ్యమైన తేమశాతాన్ని 3 నుంచి 4శాతం వరకు సడలించి 15 నుంచి 16శాతం ఉన్నా కూడా కొనగోళ్లు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. అన్నీ సవ్యంగా జరిగితే శనివారం నుండి మార్కెట్ యార్డులో ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధర క్వింటాల్ 7,550 రూపాయలతో కందుల కొనగోళ్లు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు త్వరితగతిన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**- వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ**






గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 24 ప్రభాతవార్త
అనంతపురం నగరంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, జిల్లా ఎస్‌పి జగదీష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ డ్రిల్‌ను జాయింట్ కలెక్టర్, ఎస్‌పిలు పరిశీలించారు. అనం తరం వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం తగిన ఏర్పాట్లు పకడ్బంధీగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేడుకలను మినిట్ టు మినిట్ నిర్వహించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకల సందర్భంగాన ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పెరేడ్ గ్రౌండ్‌లో గ్యాలరీలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికి తాగునీరు అందించాలన్నారు. గణతంత్ర వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ ఏ.మలోల, ఆర్డీఒ కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డిపిఎం ఆనంద్, సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప, ఐఅండ్‌పిఆర్ డిపిఆర్‌ఒ గురుస్వామిశెట్టి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డ్వామా పిడి సలీంబాషా, సర్వే ఏడి రూప్లానాయక్, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపిడి పిడి రఘునాథరెడ్డి, డిపిఒ నాగరాజునాయుడు, ఫిషరీష్ డిడి శ్రీనివాస్‌నాయక్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, తహశీల్దార్లు హరికుమార్, మహబూబ్‌బాష, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.